**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:132 | volume::1, Issue:132 | బుధవారం 10 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల : 3.00


## తెలంగాణలో సినీ పరిశ్రమకు కొత్త ఊపు



**హైదరాబాద్, డిసెంబర్ 9:** తెలంగాణలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025 రెండో రోజు "సృజనాత్మక శతాబ్దం – వినోద రంగం భవిష్యత్తు" అంశంపై జరిగిన చర్చల్లో పాల్గొన్న సినీ ప్రముఖులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రంరెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజూ హాజరయ్యారు. సినీ పరిశ్రమ నుండి చిరంజీవి, రితేష్ దేశ్‌ముఖ్, సుభాష్ ఘాయ్, అల్లు అరవింద్, సురేష్ బాబు, జెనీలియా దేశ్‌ముఖ్, అక్కినేని అమల, జోయా అక్తర్, చుంకీ పాండే, శ్యాం ప్రసాద్ రెడ్డి, అనిరుధ్ రాయ్ చౌదరి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. పరిశ్రమ అభివృద్ధిపై తమ అభిప్రాయాలను వారు ముఖ్యమంత్రికి తెలియజేశారు. పరిశ్రమ అవసరాలను అర్థం చేసుకుని నిర్ణయాలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా ప్రభుత్వం వాతావరణం సృష్టిస్తుంది. సినీ రంగ అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తుంది" అని సీఎం వెల్లడించారు. అలాగే ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో సినిమా పరిశ్రమకు చెందిన 24 క్రాఫ్ట్లలో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించే అవకాశాలను పరిశీలించాలని ఆయన సూచించారు. ఈ సమావేశం సినీ పరిశ్రమ–ప్రభుత్వం మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసినదిగా భావిస్తున్నారు.

## భారత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్తుకు
# మైక్రోసాఫ్ట్ భారీ అడుగు

- ఆసియాలోనే అతి పెద్ద పెట్టుబడిగా 17.5 బిలియన్ డాలర్లు ప్రకటించిన సంస్థ...
- ప్రధానమంత్రి మోదీతో సత్య నాదెళ్ల భేటీ...
- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, నైపుణ్యాలు, సార్వభౌమ సామర్థ్యాల పెంపు ప్రధాన లక్ష్యం...

**న్యూఢిల్లీ, డిసెంబర్ 9 :** భారతదేశంలో కృత్రిమ మేధస్సు రంగ విస్తరణకు చరిత్రలోనే



అతిపెద్ద పెట్టుబడిని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. సంస్థ చైర్మన్ సత్య నాదెళ్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయిన అనంతరం, భారత AI దిశగా 17.5 బిలియన్ డాలర్లు (దాదాపు ₹1.46 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు. ఆసియా ఖండంలో మైక్రోసాఫ్ట్ చేసిన అతి పెద్ద పెట్టుబడి ఇదే కావడం విశేషం. నిసత్య నాదెళ్ల పేర్కొన్నదేమంటేభారతదేశం ఏ ఐ రంగంలో అసాధారణ అవకాశాల దశలోకి ప్రవేశించిందని, దీనిని మరింత వేగవంతం చేయేందుకు మైక్రోసాఫ్ట్ బలమైన భాగస్వామ్యాన్ని అందించేందుకు సిద్ధమైందని. ఏఐ ఆధారిత భవిష్యత్ నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు, నైపుణ్యాల పెంపు, సార్వభౌమ సాంకేతిక సామర్థ్యాల అభివృద్ధి కోసం ఈ పెట్టుబడి వినియోగించబడనుందని ఆయన చెప్పారు.ప్రధానమంత్రి మోదీతో జరిగిన చర్చలో భారతదేశంలో AI వృద్ధి అందించే వ్యాపార అవకాశాలు, ప్రభుత్వ డిజిటల్ రూపాంతర లక్ష్యాలు, సామాన్య ప్రజల కోసం AIఆధారిత ప్రజా సేవలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. భారత్‌ను ఏ ఐ ఫస్ట్ దేశంగా" తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ దృక్కోణానికి మైక్రోసాఫ్ట్ మద్దతు ప్రకటించింది.

## ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు



- తెలంగాణను జాతీయ మోడల్‌గా తీర్చిదిద్దే లక్ష్యం...

**హైదరాబాద్, డిసెంబర్ 9 :** రాష్ట్రంలోని ప్రతి కుటుంబం గౌరవప్రదంగా, ఉన్నత ప్రమాణాలతో జీవించేందుకు సొంత ఇంటి వసతి కల్పించడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ మహా సంకల్పమని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగిన 'అఫోర్డబుల్ హౌసింగ్ పాలసీ ఫర్ అర్బన్ ఫ్యూచర్ తెలంగాణ మోడల్ 2047' కార్యక్రమంలో పాల్గొని ఆయన కీలక ఉపన్యాసం చేశారు.మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న తెలంగాణ మోడల్ ఆఫ్ అఫోర్డబుల్ హౌసింగ్ 2047 నగరీకరణ వేగంగా పెరుగుతున్న ఈ తరుణంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ఆర్థికంగా అందుబాటులో ఉండే, పర్యావరణానికి అనువైన, సాంకేతికత ఆధారిత గృహ నిర్మాణ విధానానికి తెలంగాణ దిశా నిర్దేశం చేస్తోందని తెలిపారు. "అభివృద్ధి నగరాల్లో మాత్రమే కాదు, రాష్ట్రంలోని ప్రతి కుటుంబ జీవితంలో ప్రతిఫలించాలి. అదే మా లక్ష్యం" అని ఆయన అన్నారు.

# అవినీతి నిర్మూలనకు సామూహిక కట్టుబాటు అవసరం

- ఖమ్మంలో అవినీతి నిరోధక వారోత్సవ ర్యాలీ...
- జిల్లా జడ్జి రాజగోపాల్ ఆధ్వర్యంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన...
- టోల్‌ఫ్రీ '1064' ఫిర్యాదుదారుల వివరాలు గోప్యం...
- అవినీతి నిరోధక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు...




**ఖమ్మం, డిసెంబర్ 9 :** అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం సందర్భంగా అవినీతి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంపు కోసం ఖమ్మం పట్టణంలో విస్తృత కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 3 నుంచి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాన్ని పాటిస్తున్న తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా జడ్జి జి. రాజగోపాల్ నేతృత్వంలో ర్యాలీ జరిగింది. న్యాయ అధికారులతో పాటు 'అనిశా' బృంద సభ్యులు మరియు ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నివివిధ కాలేజీలు, పాఠశాలల ఉపాధ్యాయులు, లెక్చరర్లు, విద్యార్థులు కూడా ర్యాలీలో భాగమయ్యారు. పట్టణంలో అవినీతి వ్యతిరేక నినాదాలు, టోల్‌ఫ్రీ 1064 నెంబర్ ఉన్న బ్యానర్లతో ఈ ర్యాలీ నిర్వహించబడింది. ఈ నెంబర్ ద్వారా లంచం డిమాండ్ చేసే ఘటనలను తక్షణమే ఫిర్యాదు చేయవచ్చని అధికారులు ప్రజలకు సూచించారు."ఎవరైనా లంచం అడిగితే వెంటనే 1064 కు కాల్ చేయండి, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి" అని జిల్లా జడ్జి ప్రజలకు స్పష్టం చేశారు. అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. అవినీతి నిరోధక వారోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ అవగాహన కార్యక్రమాలు, చర్చావేదికలు, మానవ శ్రేణులు కూడా నిర్వహించబోతున్నట్లు అధికారులు తెలిపారు.నిపౌరులు చురుకైన భాగస్వామ్యంతో అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందని, యువత ఈ ఉద్యమంలో ముందుండాలని అధికారులు కోరారు.


## రంగారెడ్డిలో లంచం దందా బహిర్గతం



–డిప్యూటీ తహసీల్దార్‌ను ఏసీబీ అరెస్ట్...

**హైదరాబాద్, డిసెంబర్ 9 :** రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో పనిచేస్తున్న పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ హనుమ రవీందర్ నాయక్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఫిర్యాదుదారుడిపై నమోదైన పీడీఎస్ రైస్ కేసును క్లియర్ చేయడానికీ, జరిమానా విధించి రేషన్ షాప్ తిరిగి తెరిచేందుకు సహాయం చేస్తానని చెప్పి రూ.20 వేల లంచం స్వీకరించిన సమయంలో అధికారులు దాడి చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో జిల్లా పౌరసరఫరాల కార్యాలయంలో అవినీతి వ్యవహారాలు మరోసారి బయటపడ్డాయి. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యుడే లంచం డిమాండ్ చేయడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేపింది. ఆధారాలతో కూడిన సాక్ష్యాలతో కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు, నిందితుడిపై దర్యాప్తు వేగవంతం చేశారు.లంచం కోరే ఏ ప్రభుత్వ ఉద్యోగి గురించి సమాచారం ఉన్న వెంటనే టోల్ ఫ్రీ 1064కు కాల్ చేయాలని, అదనంగా వాట్సాప్ 9440446106, ఫేస్‌బుక్ వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని అవినీతి నిరోధక శాఖ విజ్ఞప్తి చేసింది. "ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయి" అని ఏసీబీ మరోసారి స్పష్టం చేసింది.ఈ చర్యతో రంగారెడ్డి జిల్లాలో పౌరసరఫరాల శాఖలో అవినీతిపై కఠిన సందేశం వెళ్లినట్లు అధికారులు పేర్కొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌లో మెగాస్టార్ చిరంజీవి
### "సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి మరిన్ని సమావేశాలు నిర్వహిస్తాం"




**హైదరాబాద్, డిసెంబర్ 9 :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సినీ రంగం పాల్గొనడంతో కార్యక్రమం మరింత రంజుగా మారింది. నిర్మాతలు సురేష్ బాబు, అల్లు అరవింద్‌తో పాటు మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నటీమణులు జెనీలియా, అక్కినేని అమలతో సహా టాలీవుడ్–బాలీవుడ్ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మెగాస్టార్ చిరంజీవి సభలో మాట్లాడుతూ ఇంత గొప్ప వేదికలో పాల్గొనే అవకాశం ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఇది చిరంజీవికి వచ్చిన ఆహ్వానం కాదుడ మొత్తం సినీ ఇండస్ట్రీ తరఫున వచ్చిన గౌరవం. హైదరాబాద్‌ను గ్లోబల్ ఫిల్మ్ హబ్‌గా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి చూపుతున్న దిశ ప్రశంసనీయం" అన్నారు. ఇతర భాషల నుండి కూడా భారీ స్థాయిలో సినిమాలు హైదరాబాద్‌లో షూటింగ్ చేయడానికి వచ్చే విధంగా ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తోందని చెప్పారు. సినీ పరిశ్రమ అభివృద్ధి దేశ జీడీపీకే మేలు చేస్తుందని, ఈ లక్ష్యంతో త్వరలోనే మరిన్ని సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ని

## మణిపూర్‌లో వీరశహీదులకు అస్సాం రైఫిల్స్ నివాళి

ఇంఫాల్, డిసెంబర్ 9 : స్పియర్ కార్ప్స్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అస్సాం రైఫిల్స్ దళాలు మణిపూర్‌లోని మోదీ, తెంగ్నూపాల్ ప్రాంతాల్లో దేశం కోసం పరమ త్యాగం చేసిన వీర సైనికులను స్మరించాయి. డిసెంబర్ 7 మరియు 8 తేదీల్లో నిర్వహించిన పుష్పాంజలి కార్యక్రమాలలో అధికారులు, సిబ్బంది ఘనంగా పాల్గొన్నారు. 2001లో వీరమరణం పొందిన రైఫిల్మన్ రాకేష్ సింగ్, 1956లో పరమ త్యాగం చేసిన రైఫిల్మన్ లాప్కా డామ్‌డమ్‌ల సేవలను ఈ సందర్భంగా అధికార ప్రతినిధులు స్మరించారు.

## డిజిటల్ విధానంలో జనగణన
### లోక్‌సభలో కీలక ప్రకటన




దేశంలో జనాభా లెక్కల సేకరణ విధానంలో పెద్ద మార్పు చోటు చేసుకోనుంది. భారతదేశ చరిత్రలో తొలిసారిగా పేపర్ లేకుండా డిజిటల్ విధానంలో జనగణన చేపట్టనున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి లోక్‌సభలో ప్రకటించారు. సంప్రదాయ పద్ధతిని మార్చి సాంకేతికత ఆధారంగా వేగవంతమైన, పారదర్శకమైన లెక్కల సేకరణనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.నిడిజిటల్ జనగణన కోసం రెండు మొబైల్ యాప్‌లు, ఒక వెబ్ పోర్టల్‌ను ఇప్పటికే అభివృద్ధి చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ యాప్‌లలో ఒకటి జనగణకుల కోసం సిద్ధం చేయగా, మరొకటి పౌరులు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేలా రూపొందించారు. ఇంతకు ముందు ఓ వ్యక్తి నుంచి 30కు పైగా ప్రశ్నలు అడిగి లెక్కల సేకరణ జరిపేవారు. ఇప్పుడు ఆ ప్రశ్నావళి పూర్తిగా యాప్‌లలో ఉంటుంది. ఆసక్తిగల పౌరులు తమ వివరాలను యాప్ ద్వారా నేరుగా నమోదు చేసుకోవచ్చు. అనంతరం జనగణకులు ఇంటికి వెళ్లి ఆ వివరాలను పరిశీలించి ధృవీకరిస్తారు. ఈ విధానం వల్ల సమయం ఆదా అవుతుందని, పనితీరు వేగవంతం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణనను నిర్వహించడం భారతదేశపు సాధారణ పద్ధతి. 2011 తర్వాత 2021లో జరగాల్సిన తదుపరి జనాభా లెక్కలు కరోనా కారణంగా వాయిదా పడ్డాయి. తాజా నిర్ణయం మేరకు 2027లో డిజిటల్ మోడ్‌లో జనగణన ప్రారంభించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది.

# అల్వాల్‌లో అదుపు తప్పుతున్న అక్రమ నిర్మాణాలు..!

**–నోటీసులు జారీ చేసినా పనుల వేగం తగ్గలేదు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, డిసెంబర్ 9 మన వార్త :**అల్వాల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు అదుపుతప్పి పెరుగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు పలు సార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ, నిర్మాణదారులు వాటిని పట్టించుకోకపోవడం నియంత్రణ వ్యవస్థ బలహీనతను స్పష్టంగా



బయటపెడుతోంది. జనవాసాల మధ్య షెడ్లు, అదనపు అంతస్తులు నిర్మించడం వంటి పనులు ఎలాంటి అనుమతులు లేకుండా సాగుతుండటం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది.జనవాసాల మధ్య బహిరంగ షెడ్లు,రోడ్లు ఇరుకైన కాలనీ అల్వాల్‌లోని శ్రీ గణేష్ ఎంక్లేవ్ రోడ్ నం.4లో 58 గజాలలో నిర్మించిన భవనంలో స్టిల్ ప్లస్ టూ నిర్మాణంతో పాటు నాలుగు కమర్షియల్ షట్టర్లు ఏర్పాటు చేశారు. ఈ నిర్మాణం కారణంగా 40 ఫీట్ల కాలనీ రోడ్లు ఇరుకుగా మారి, వాహనాలు రోడ్డుపైనే నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.గతంలోనే టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ, నిర్మాణదారుడు వాటిని పట్టించుకోకుండా పనులు కొనసాగించడం స్థానికుల అసంతృప్తిని మరింత పెంచుతోంది.అల్వాల్ హిల్స్, యాదమ్మ నగర్, సూర్య నగర్, మచ్చ బొల్లారంలో పరిస్థితి దారుణం ఈ ప్రాంతాలలో నిబంధనలను ఉల్లంఘించే నిర్మాణాలు ఎవరూ ఆపలేనట్టుగా సాగుతున్నాయి. ప్రత్యేకంగా మచ్చ బొల్లారంలోని సెవెన్ టెంపుల్ ఎదుట ఉన్న పాత భవనాన్ని కమర్షియల్ షాపులుగా మార్చే పనులు రూల్స్‌కు విరుద్ధంగా వేగంగా జరుగుతున్నాయి.టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ భవనంపై నోటీసులు జారీ చేసినప్పటికీ, పనులు మాత్రం అడ్డంకులు లేకుండా జరగడం ప్రజల్లో అనేక అనుమానాలకు దారితీస్తోంది.నోటీసులు ఇస్తే అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు?"ఇప్పటికే 4 కంటే ఎక్కువ నోటీసులు నిర్మాణాలు మాత్రం అదే వేగంలో టౌన్ ప్లానింగ్ విభాగం ప్రకారం పలువురు నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసినట్టు చెబుతున్నప్పటికీ, స్థలాల్లోకి వెళ్లి చూస్తే పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది.ఒక్కో నిర్మాణంపై 4 కంటే ఎక్కువ నోటీసులు జారీ చేసినా పనులు ఆగకపోవడం, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పూర్తిగా లేకపోవడం ఉన్నతాధికారుల జోక్యం అత్యవసరం అల్వాల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు అడ్డుకోలేని పరిస్థితి నెలకొనడంతో, స్థానికులు ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.రూల్స్ ఉన్నా అమలు లేదు. చర్యలు ఉన్నా ఫలితం లేదు. మన భద్రతకు ఎవరు బాధ్యత? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పర్యవేక్షణ లోపం, అధికారుల నిర్లక్ష్యం, మానిటరింగ్ లోపం కలిసి అల్వాల్‌ను అక్రమ నిర్మాణాల కేంద్రంగా మార్చుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు

**–జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు...**

**–మైనర్ వెహికల్ నడపడం వల్ల జరిగే ప్రమాదాలు వాటికి విధించే శిక్షలు, అవగాహన సదస్సు...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 9, ( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట సిపి ఆదేశానుసారం సిద్దిపేట



పట్టణంలోని ఇందిరా నగర్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ ఎస్ఐ విజయభాస్కర్, ట్రాఫిక్ రూల్స్ రోడ్ సేఫ్టీ మైనర్ వెహికల్ నడపడం వల్ల జరిగే ప్రమాదాలు వాటికి విధించే శిక్షలు, రాంగ్ రూట్లో బండి నడపడం మద్యం సేవించి బండి నడపడం రోడ్డు దాటేటప్పుడు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాలు గురించి విద్యార్థులకు వివరించి చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ అఖిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి,అధ్యాపకులు,సుమిత్ర, సునీత, లక్ష్మణ్, శ్రీనికర్,నీరజ కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికల నియమాలను పాటించాలి

**–మధిర టౌన్ ఇన్స్పెక్టర్. డి రమేష్...**

**మధిర, డిసెంబర్9( మన వార్త):** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలో జరిగే ప్రతి ఒక్క గ్రామంలో పోలీసు లు సూచించిన నియమాలను పాటించాలని పంచాయతీ ఎన్నికల ను



ప్రశాంత వాతావరణంలో మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని, ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలిపారు.పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతి ఇస్తారని తెలిపారు. తమ వెంట ఓటర్ ఐడి కార్డులను, గుర్తింపు కార్డులను తెచ్చుకోవాలని సూచించారు వాట్సాప్ నందు సోషల్ మీడియా నందు ఇతరులకు రెచ్చగొట్టేలా కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.గ్రామాలలో ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుంది, ప్రచారాలు నిషేధం చేయబడతాయి. బయట వ్యక్తులు గ్రామాలలో ఉండరాదు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని, గొడవలకు, అల్లర్లకు పాల్పడకూడదు ఎన్నికలు పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజులలో అనుమతి తీసుకుని నిర్వహించుకోవాలి. విజయోత్సవ ర్యాలీలలో టపాకాయలు పేల్చరాదు.పైన పేర్కొన్న సూచనలు ఎవరైనా అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తాము అని, ప్రజలందరూ పోలీసుల సూచనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరుచున్నాము.

# ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించిన ఎన్నికల అధికారులు...



**చిన్న శంకరం పేట డిసెంబర్ 8 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రాదే శ్యామ్ ఫంక్షన్ హాల్ లో ప్రెసిడెంగ్ అధికారులకు మరియు స్టేజ్ 2 అధికారులకు రెండవ గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాలెట్ బాక్సుల సీల్ వేయడం వాటిని తీసుకెళ్లే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు, నర్సాపూర్ లోని ఓ హాస్టల్ లో కుక్కగా పనిచేస్తున్న ఓ మహిళను శిక్షణ తరగతులు ఉన్నాయి వెళ్లాలని హాస్టల్ వార్డెన్ రేఖ ఆదేశించడంతో ఆ మహిళ ఇక్కడికి వచ్చి తన పేరు ఆర్డర్ కాపీలో లేకపోవడంతో వెనుతిరిగి వెళ్ళింది ఆ వృద్ధ మహిళ ఇక్కడికి రావడానికి మరొకరి సహాయం తీసుకొని రావడం ఇంత దూరం వచ్చాక ఆర్డర్ కాపీలో పేరు లేకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంది, ఈ సందర్భంగా ఎం ఓ టి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికలు జరుగుతున్న అంతసేపు అధికారులు జాగ్రత్తగా ఉండాలని ఎన్నికల ఆదేకారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలని బ్యాలెట్ బాక్సులు తీసుకువచ్చి మళ్లీ వాటిని అధికారులకు అప్పగించేంతవరకు జాగ్రత్తగా ఉండాలని ఎన్నికల అధికారులు ఎక్కడ కూడా నిర్లక్ష్యం చేయకూడదని ఆయన తెలిపారు బ్యాలెట్ బాక్సులు తీసుకువచ్చి వాడిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే బ్యాలెట్ డబ్బాలలో ఓటు హక్కు వినియోగించుకున్న వారి బ్యాలెట్ పత్రాలను వేయించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి ఎంపీడీవో దామోదర్ తో పాటు మండల విద్యాధికారి పుష్పవేని తదితరులు పాల్గొన్నారు

## ముక్కోటి ఏకాదశి తెప్పోత్సవానికి భద్రాచలంలో ప్రత్యేక ఆకర్షణలు : కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐ.ఏ.ఎస్

**–ముక్కోటి ఏకాదశి తెప్పోత్సవానికి భద్రాచలంలో ప్రత్యేక సన్నాహాలు...**

**–భక్తులకు మరింత ఆకర్షణగా గోదావరి తీర తెప్పోత్సవం...**

**–భద్రాచలంలో గిరిజన సంపద, సాంస్కృతిక ప్రదర్శనలతో తెప్పోత్సవం...**

**భద్రాచలం, డిసెంబర్ 9. (మన వార్త ప్రతినిధి).**ముక్కోటి ఏకాదశి మహోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాచలంలో గోదావరి తీరం వద్ద జరిగే తేప్పోత్సవం సందర్భంగా భక్తులకు కనువిందు చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. మంగళవారం ఆయన గోదావరి కరకట్ట ప్రాంతంలోని తెప్పోత్సవం జరిగే ప్రదేశాలు, రివర్ ఫెస్టివల్ కోసం నిర్మాణంలో ఉన్న తాత్కాలిక పర్యాటకుల విడిది గృహాలు, గిరిజన వంటకాలు, కళాఖండాల స్టాల్స్, బోట్ షికార్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఏర్పాటు చేసిన వసతులు, సాంస్కృతిక ప్రదర్శనలకు భక్తులు విశేష స్పందన చూపారని తెలిపారు. ఈసారి మరింత విస్తృతంగా సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు. తాత్కాలిక నివాస గృహాలకు డైనింగ్ హాల్, సోలార్ విద్యుత్ సదుపాయాలు, సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.గోదావరి తీరం వద్ద ఏర్పాటయ్యే వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భద్రాచలం పట్టణమంతా వినిపించేలా సౌండ్ సిస్టమ్ అమర్చనున్నట్లు తెలిపారు. అదనంగా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా తయారుచేసిన ఆర్గానిక్ ఉత్పత్తులు, మిల్లెట్ బిస్కెట్లు, సబ్బులు, షాంపూలు, ఆర్గానిక్ నెయ్యి, తినుబండారాల స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా దుమ్ముగూడెం మండలంలోని బొజ్జిగుప్ప గ్రామాన్ని పర్యాటక గ్రామంగా అభివృద్ధి చేస్తూ, అక్కడ విడిది గృహాలు, బోటింగ్ షికారు సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ ప్రదేశం పాత తరపు కట్టడాలతో, గిరిజన సంస్కృతిని ప్రతిబింబించేలా ఆకర్షణీయంగా ఉండి భక్తులకు విశేష అనుభూతిని కలిగిస్తుందని వెల్లడించారు. ప్రతీ ఏర్పాట్లు పది రోజుల్లో పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, తహశీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ డీఈ జీవన్, ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వరరావు.

## ఖైదీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచనలు : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**–ఖైదీలకు ఉపాధి శిక్షణలపై దృష్టి కలెక్టర్ జితేష్. ఐ.ఏ.ఎస్.**

**–ఖైదీలకు స్వావలంబన శిక్షణలు అవసరం**

**–ఖైదీల భవిష్యత్ కోసం ఉపాధి అవకాశాలు కల్పించాలి – అగరబత్తీలు బాగున్నాయి జితేష్ వి. పాటిల్...**

**–ఖైదీల అభ్యున్నతికి కొత్త ఆలోచనలు భద్రాచలం జైలు సందర్శించిన జిల్లా కలెక్టర్**

**భద్రాచలం, డిసెంబర్ 9. (మన వార్త ప్రతినిధి )**క్షణిక ఆవేశంలో తెలిసో తెలియకో నేరాలకు పాల్పడి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను



సత్ప్రవర్తనతో సమాజంలో తిరిగి స్థిరపడేలా చేయడం కోసం వారికి ఉపాధికి దారితీసే శిక్షణలు అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని స్పెషల్ సబ్ జైల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలు తయారు చేస్తున్న హెర్బల్ అగరబత్తీ యూనిట్, లీగల్ ఎయిడ్ క్లీనిక్, మరియు ఖైదీలకులకు మెనూ ప్రకారం అందిస్తున్న ఆహారాన్ని ఆయన పరిశీలించారు. అగరబత్తీలు చాలా నాణ్యంగా ఉన్నాయని అభినందించిన కలెక్టర్, వీటి విక్రయాలను స్థానిక మార్కెట్ ద్వారా నిర్వహించాలని సూచించారు. అగరబత్తీలతో పాటు పేపర్ కప్పులు, పేపర్ బాక్సులు తయారీ యూనిట్లు కూడా ఏర్పాటు చేస్తే ఖైదీలకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని, బయటకు వెళ్లిన తర్వాత స్వయంగా ఉపాధి పొందగలరని ఆయన అభిప్రాయపడ్డారు. తక్కువ ఖర్చుతో కోళ్ళ పెంపకం (కౌజ్ పిట్టల పెంపకం) కోసం ఖాళీ ప్రదేశాన్ని ఉపయోగించేటట్లు ఏర్పాట్లు చేయాలని జైలర్‌కి సూచించారు. ఖైదీల విద్యాభివృద్ధి కోసం, రాత్రిపూట చదువుకునే ఖైదీల ద్వారా మిగతా ఖైదీలకు విద్య నేర్పే విధానాన్ని ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. అదనంగా, పోటీ పరీక్షలకు హాజరయ్యే ఖైదీల కోసం లైబ్రరీలో విజ్ఞానాన్ని పెంచే పుస్తకాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. జైలర్ ఉపేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు బయటి పెట్రోల్ బంకుల్లో పనిచేసే అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వినోద కార్యక్రమాలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేస్తామని అన్నారు. అలాగే మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంపై పూర్తి దృష్టి పెట్టామన్నారు. ఈ సందర్శనలో భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, సబ్ జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపు తొలగించాలని మహిళలు ఆందోళన..

**జమ్మికుంట, డిసెంబర్ 09( మన వార్త ప్రతినిధి):**నివాస ప్రాంతంలో ఏర్పాటు చేసిన వైన్ షాపును తొలగించాలని మహిళలు ధర్నా



చేశారు.నివాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం షాపును వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ కళాశాల రోడ్డు,మురళీ టాకీస్ రోడ్డు కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన కృష్ణ వైన్ షాప్ వద్ద మహిళలు ఆందోళన చేపట్టారు. నివాస ప్రదేశాలలో మద్యం షాపుకు అనుమతి ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. వైన్ షాప్ ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిదాదాలు చేశారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఆందోళనకు దిగాల్సి వచ్చిందని తెలిపారు.పాఠశాలలకు,దేవాలయాలకు సమీపంలో నివాసాల మధ్యలో వైన్ షాప్ ఏర్పాటు చేయడం వలన భక్తులకు, పిల్లలకు, స్థానికులకు అసౌకర్యాన్ని కలిగిస్తుందని ఆరోపించారు.ఈ ఏరియాలో గత 30 ఏళ్లుగా ఎలాంటి వైన్ షాపులు ఏర్పాటు చేయలేదని ఈ ప్రాంతం ఎక్కువగా కుటుంబాలు నివసించే ప్రాంతం అని అలాగే డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, పాఠశాలలు, దేవాలయాలు ఉండే ఏరియా అని నిత్యం మహిళలు, విద్యార్థులు ఇదే రహదారి వెంబడి వెళ్తారని అన్నారు. ఈ ప్రాంతం నుండి వైన్ షాప్ ను తొలగించాలని జమ్మికుంట ఎక్సైజ్ పోలీస్ వారికి, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఇంతవరకు చర్యలు తీసుకోలేదని వెంటనే ఈ ప్రాంతం నుండి వైన్ షాప్ ను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

**-ఐపీఎస్ వసుంధర యాదవ్...**

**మధిర డిసెంబర్ 9( మన వార్త)**గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కల్లూరు ఐ పీ ఎస్ వసుంధర యాదవ్ కోరారు. మంగళవారం మధిర మండలం దెందుకూరు గ్రామంలో మధిర రూరల్ సిఐ డి మధు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల అవగాహన కార్యక్రమంలో ఆవెం పాల్గొన్నారు. ఓటు హక్కు చాలా విలువైనదని ప్రలోభాలకు ఒత్తిడిలకు లోను కాకుండా ప్రజలు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నిబంధన మేరకు ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచారాల నిర్వహించుకోవాలని కోరారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిబంధనల మేరకు రూ. 50 వేల కు మించి నగదు ను వెంట తీసుకురాకూడదని, ప్రచార సందర్భంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు వ్యక్తిగత విమర్శలు అభ్యర్థులు చేయరాదని అన్నారు. పోలింగ్ సమయంలో పోలింగ్ బూత్ ప్రాంతాలలో ఎటువంటి ప్రచారాలు నిర్వహించరాదని సూచించారు. పోలింగ్ ప్రక్రియ అనంతరం ఓట్ల లెక్కింపును నిర్వహించి ఫలితాలను ప్రకటించిన తర్వాత గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని తెలిపారు. శాంతియుత వాతావరణాన్ని అమలు చేస్తూ ఎన్నికలు విజయవంతం అయ్యేలా రాజకీయ పక్షాలు పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యవహరించాలని ఇందుకోసం అధికారులు పోలీసు యంత్రాంగం చేపడుతున్న చర్యలకు అందరూ సహకరించాలని ఐ పీ ఎస్ కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై లక్ష్మీ బార్గవి, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అమ్మవారి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి


**-మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు...**

**చిన్నశంకరంపేట డిసెంబర్ 9 ( మన వార్త ప్రతినిధి )**అమ్మవారి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు అన్నారు. చిన్న శంకరంపేట మండలంలోని చందంపేట గ్రామంలో పెద్దిరాజు పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలు మాజీ ఎంపీటీసీ శివకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజ్ సంఘం సభ్యులు పూర్ణకుంభంతో హనుమంతరావును ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శ్రీమాన్ రెడ్డి, రాజిరెడ్డి, సిద్ధి రాములు, జంగా రాయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యాదవరావు, తోట లింగమూర్తి, భూమా గౌడ్, యాదగిరి ల తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థిని గెలిపించుకుందాం-గ్రామ అభివృద్ధికి తోడ్పడుదాం

**వెంకటాపూర్ రామప్ప9 మన వార్తా ప్రతినిధి** కత్తెర గుర్తుకు ఓటువేసి,భారీమెజారిటీతో గెలిపిద్దాంతెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి. Dr,,దనసరి. అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల. అశోక్ సూచనలమేరకు,,,నర్సాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి-చక్రపు.శ్రీనివాస్ గెలుపుకై,గ్రామకమిటీ అధ్యక్షులు-బొచ్చు. అశోక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ఏర్పాటుచేయగా,,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా-TPCC ప్రధాన కార్యదర్శి-మల్లాడి. రాంరెడ్డి,మండల అధ్యక్షులు-చెన్నోజు. సూర్యనారాయణ విచ్చేసారు. వారితోపాటు,,గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ అధికారపార్టీ బలపరచిన అభ్యర్థిచక్రపు. శ్రీనివాస్ కత్తెర గుర్తుకు"" ఓటువేసి భారీ మెజారిటీతో విజయం అందించాలి. అధికార పార్టీలో ఉన్న అభ్యర్థి గెలిస్తేనే,గ్రామం అభివృద్ధి సాధ్యం అవుతుందని,ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవచ్చు,మంత్రి తో అందుబాటులో ప్రతి ఒక్క ఇంటికి కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న పథకాలను అందజేయండంలో ముఖ్యపాత్ర వహిస్తారని,6 గ్యారెంటీలను అందరికీ అందేవిధంగా కృషి చేస్తానని శ్రీనివాస్ కూడా వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా సోదరీమణులు,అనుబంధసంఘాల నాయకులు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ నుండి మల్లు నందిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**మధిర,డిసెంబర్9( మన వార్త )**మధిర మండలం, కృష్ణాపురం గ్రామం, మల్లు భట్టి విక్రమార్క ఈ గ్రామ అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు ఇచ్చి భవిష్యత్తు లో ఇట్టి గ్రామము అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినందున ఈరోజు మల్లు నందిని విక్రమార్క ఆధ్వర్యంలో గడ్డిగోపుల వెంకటరత్నం, సాంబత్తిని వెంకటేశ్వర్లు వారి అధర్వ్యం లో 10 కుటుంబాలు మరియు వారి కుటుంబ సభ్యులు బి ఆర్ స్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఇప్పుడు జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న భూక్యా నాగేశ్వరరావు యొక్క ఎన్నికల గుర్తు అయిన కత్తెర గుర్తు పై ఓటు వేసి,గ్రామ పంచాయతీ ను కాంగ్రెస్ కైవసం చేస్తామని మాట ఇచ్చినారు. కార్యక్రమంలో మధిర మండల అధ్యక్షులు సురంశెట్టి కిషోర్ , గ్రామశాఖ పోచేపల్లి శంకర్ రావు , AMC డైరెక్టర్ వేల్పుల చెంచయ్య , మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు , కొత్తపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారిపై మరో రోడ్డు ప్రమాదం



**-ఎక్సెల్ బైక్ ని వెనుక నుండి ఢీ కొట్టిన పల్సర్ బైక్...**

**-ద్విచక్ర వాహనదారుడికి గాయాలు...**

**బెజ్జంకి, డిసెంబర్ 9 (మన వార్త రిపోర్టర్ )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ రాజీవ్ రహదారిపై వెళ్తున్న కోహెడ మండలం శనిగరం గ్రామానికి బోడిగే రాజు తన యొక్క టీవీఎస్ ఎక్సెల్ పై శంకర్ నగర్ - బెజ్జంకి క్రాసింగ్ వద్ద వేగంగా వెనుక నుంచి వస్తున్న పల్సర్ బైక్ ముందు పోతున్న ఎక్సెల్ బైక్ ని ఢీ కొట్టింది. ఎక్సెల్ పై వెళ్తున్న బోడిగే రాజుకు గాయాలు కాగా స్థానికులు ఆసుపత్రికి తరలించారని సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి




**వెంకటాపూర్ రామప్ప డిసెంబర్9 మన వార్త ప్రతినిధి**బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు సంక్షేమశాఖ. Dr,,దనసరి. అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు-పైడాకుల. అశోక్ సూచనలమేరకు వెంకటాపూర్ మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో,ఆ గ్రామ వాస్తవ్యులు-గాజుల. రాజనర్సయ్య తల్లి నిన్న మరణించగా, పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు-బైరెడ్డి. భగవాన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి. శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని సీనియర్ నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట లో సోనియా గాంధీ జయంతి వేడుకలు..

**జమ్మికుంట, డిసెంబర్ 09( మన వార్త ప్రతినిధి):**సోనియా గాంధీ జయంతి సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పూజా అర్చనలు జరిపిన అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పెద్ది కుమార్ మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు నిబద్ధతతో చేసిన కృషి అపారమని, ఆమె సంకల్పంతోనే కోట్లాది ప్రజల కల నిజమైందని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరువరని, ఆమె ఆరోగ్యంగా దీర్ఘాయుష్షుతో ఉండాలని మనమందరం కోరుకుంటున్నామని తెలిపారు. అదే విధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు బంధు, రైతు భరోసా, గ్యాస్ సబ్సిడీ, రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీతో పాటు నిరుపేద కుటుంబాల గృహ స్వప్నాలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాలను గుర్తు పెట్టుకొని, ఈ ప్రజాహిత కార్యక్రమాలు మరింత బలపడేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచ్‌లుగా మరియు వార్డ్ సభ్యులుగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగ రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివకుమార్ ,మంకు ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రాజయ్య, బండి మల్లయ్య, మరి వీరారెడ్డి, మూడేళ్ల రమేష్, ధర్మకర్తలు గుడిషాల పరమేశ్వర్, గోలి కిరణ్,కురిమిళ్ళ చిరంజీవి,సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, కేటీకే తిరుపతిరెడ్డి, బుర్ర రమేష్, సరిముల సదానందం, మారెపల్లి వేణు, మారేపల్లి వంశీ, రేణిగుంట రవీందర్,రావుల రాజబాబు, భోగం రాజేందర్, దాసరి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హరిచంద్ర నాయక్ తండా సర్పంచ్ గా అరుణ జ్యోతి ఏకగ్రీవం



**జహీరాబాద్, డిసెంబర్ 9 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండలం హరిచంద్ర నాయక్ తండా సర్పంచ్ గా అరుణ జ్యోతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అరుణ జ్యోతి భర్త చంద్రశేఖర్ పవార్ గతంలో జహీరాబాద్ పురపాల సంఘం వార్డు కౌన్సిలర్ గా బాధ్యతలు నిర్వహించారు. అదే విధంగా చంద్రశేఖర్ తండ్రి కిషన్ పవార్ జడ్పీటీసీ గా ప్రజలకు సేవలందించారు. కుటుంబం రాజకీయ నేపథ్యం ఉండడంతో, తండా పంచాయతీ ప్రజలు వారి సేవలపై నమ్మకంతో అరుణ జ్యోతి ని సర్పంచ్ గా ఎన్నుకోవడంతో పాటు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అరుణ జ్యోతి మాట్లాడుతూ, తమ కుటుంబ పెద్దల రాజకీయ సేవల అడుగుజాడల్లో నడుస్తూ, నా పై నమ్మకంతో సర్పంచ్ గా ఎన్నుకున్న తండా పంచాయతీ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి విద్యా, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## ధర్మారెడ్డి పల్లి సర్పంచ్ అభ్యర్థి గా కాసమొల్ల శ్రీనివాస్

**-అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా...**

**గజ్వేల్ డిసెంబర్ 09 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాసమొల్ల శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని ఉద్దేశంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు ప్రజల ఆశీర్వాదం ఉన్నదని,నాకు కేటాయించిన ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు,గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయం అని, అన్నారు బి ఆర్ ఎస్ పార్టీ హయంలోనే గ్రామం అభివృద్ధి చెందిందని,కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని గ్రామస్థులు విజ్ఞతతో ఆలోచించి నాకు కేటాయించిన ఉంగరం గుర్తుకు,అలాగే మా ప్యానల్ వార్డు సభ్యులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాగరాజు,శ్రీనివాస్ రమేష్ స్వామి లక్ష్మయ్య స్వామి కరుణాకర్ నవీన్ కిరణ్ బల్ రాజ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు




## మజీద్ పల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి రమేష్ గౌడ్

**గజ్వేల్ డిసెంబర్ 09 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మజీద్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జాలిగామ రమేష్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి, నాకు మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తు మీద వేసి గెలిపించాలని అలాగే మా ప్యానల్ వార్డు సభ్యులకు మీ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు, రాజకీయ అనుభవంతో గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో, ఇంకా ఏమి అభివృద్ధి కావాలో పూర్తిగా అనుభవం ఉన్న వ్యక్తిగా మీ ముందుకు వస్తున్న మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని గ్రామాన్ని జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో నంబర్ వన్ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాదని, ముఖ్యంగా యువత మహిళలు గ్రామస్తులు పెద్దలు అందరూ ఓటరు మహాశయులు కత్తెర గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. లక్ష్మణ్, నరసింహులు, స్వామి, శివరాములు, నర్సింలు, భాస్కర్, స్వామి, నాగరాజు, వెంకటేష్, స్వామి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు




## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి...



**నార్సింగి డిసెంబర్ 8( మన వార్త ప్రతినిధి)**

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన నార్సింగి మండలం వల్లూరు జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన గూని సత్తెమ్మ (40) జాతీయ రహదారి 44 మధ్యలో జీఎంఆర్ సంస్థలో కూలీగా పని చేస్తోంది. రోజు వారీగా మంగళవారం నాడు రోడ్డు మధ్యలో పూల మొక్కలను శుభ్రం చేసి రోడ్డు దాటుతున్న క్రమంలో వెనుక నుండి వస్తున్న ఇన్నోవా కారు ముందున్న ఆటోను ఢీకొనడంతో ప్రక్కనే నడుచుకుంటూ వెళుతున్న మహిళ ఆటో తో పాటు పక్కనే ఉన్న కాలువలో పడి అక్కడికక్కడే మృతిచెందారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన స్థానిక ఎస్సై సృజన కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## తెలంగాణ సంస్కృతికి నిదర్శనం తెలంగాణ తల్లి

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**


**మంచిర్యాల, డిసెంబర్ 09 (మన వార్త ప్రతినిధి):**తెలంగాణ సంస్కృతికి నిదర్శనం తెలంగాణ తల్లి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డకు ప్రత్యేకమైన స్థానం ఉంటుందని, మహిళను ఇంటి దేవతగా అభిమానిస్తారని, కుటుంబంలో కొడుకు, కూతుళ్లలో ఆడబిడ్డకు ప్రత్యేక స్థానం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని, కుటుంబానికి యజమానిగా చేసి రేషన్ కార్డులు, గృహ జ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, ఈ సంస్కృతిని భావితరాలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## రాజ్ కుమార్ ను గెలిపించండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తా...

**–మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు....**

**చిన్న శంకరంపేట డిసెంబర్ 8 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామం లో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శంభుని రాజకుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు, గ్రామంలో వీధి వీధి పర్యటిస్తూ టీవీ రిమోట్ గుర్తుకు ఓడేసి శంభుని రాజకుమారుడు టీవీ రిమోట్అత్యధిక మెజారితో గెలిపించాలని ఆయన ప్రచారాన్ని నిర్వహించారు ప్రచార రతంపై పర్యటిస్తూ గ్రామంలోని వీధులన్నీ ప్రచారంలో పాల్గొని అభివృద్ధిపై ఆయన ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి రాజకుమారుని గెలిపిస్తే నియోజకవర్గంలోనే ఆదర్శ గ్రామంగా సూరారం గ్రామాన్ని తీర్చిదిద్దుతానని ఆయన సూచించారు, రాజకుమార్ గెలుస్తే సూరారం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిని చేసి చూపిస్తానని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి రాజ్ కుమార్ తో పాటు టి మాందాపూర్ తాండ సర్పంచ్ అశోక్ నాయక్, మాజీ జెడ్పిటిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోతరాజు రమణ, శ్రీమాన్ రెడ్డి, రాజిరెడ్డి, చిరంజీవి, శ్రీనివాస్ రెడ్డి, యాదవరావ్, తోట లింగమూర్తి, శంకరయ్య,పవన్ గౌడ్, అక్బర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా విజయ్ దివస్ కార్యక్రమం

**మధిర, డిసెంబర్9( మన వార్త):**తెలంగాణ చరిత్ర మార్చిన కేసీఆర్ దీక్ష తెలంగాణ రాష్ట్ర అవతరణ కొరకు నాంది పలికిన దీక్ష ఆత్మగౌరవ జ్యోతి వెలిగిన రోజును విజయ్ దివస్ జరుపుకున్నారు కెసిఆర్ తెలంగాణ కోసం తన ప్రాణాన్ని లెక్కచేయకుండా చేసిన పోరాట ఫలితంగా ఆ నాటి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి తెలంగాణను ప్రకటించిందివిజయ్ దివస్ సందర్భంగా మధిర పట్టణంలో పార్టీ కార్యాలయం వద్ద నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు బెలూన్లతో ఘనంగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి, తదనంతరం మధిర పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలతో అభిషేకం చేసి బెలూన్లను ఎగరవేసి విజయోత్సవాన్ని గుర్తుచేసుకున్న లింగాల కమల్ రాజు మరియు బిఆర్ఎస్ శ్రేణులు. ఈ కార్యక్రమంలో లింగాల కమల రాజు, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మధిర మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ వైవిఅప్పారావు, మధిర శివాలయం మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు మధిర పట్టణ బిఆర్ఎస్ నాయకులు దోకుపర్తి సత్యంబాబు సూర్యదేవర శ్రీనివాసరావు భువనగిరి నారాయణరావు కపిలవాయి జగన్మోహన్రావుఆళ్ల నాగబాబు షేక్ ఖాదర్ పరిశ శ్రీనివాసరావు చీదిరాల రాంబాబు, నాగులవంచ రామారావు అబ్దుల్ ఖురేషి దిల్ వేల్పుల శివ పుట్టినరోజు షేక్ సైద ఆరుద్ర కొండ ఓరుగంటి విజయ్ బుద్ధుల బాబురావు మన్నెం శ్రీను లంకమల్ల నాగేశ్వరరావు వీరంశెట్టి సీతారామయ్య బెజ్జం కిరణ్ గుండాల సర్వయ్య వేల్పుల శ్రీనివాసరావు పంబి సత్యనారాయణ జల్లా ప్రవీణ్ చీమల పుల్లయ్య షేక్ మౌలాలి జల్లా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్




**–హాజరైన జిల్లా అధికారులు, సిబ్బంది...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ – 09** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రోడ్స్ అండ్ బిల్డింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్ ఆవిష్కరించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది హాజరు కాగా, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పాటిస్తూ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, సీపీఓ శ్రీనివాసాచారి, డోర్స్ అధ్యక్షుడు డీవీ హెచ్ ఓ రవీందర్ రెడ్డి, ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 04 గురికి 41,000 రూపాయల జరిమానా




**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 9, ( మన వార్త ప్రతినిధి)**సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ , చౌరస్తాలలో రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, నలుగురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి , ముందు హాజరుపరచగా విచారణ చేసి 4గురికి ? 41,000/- రూపాయల జరిమాన విధించారుఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వాళ్ల కి పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## జీవితంలో ఏది శాశ్వతం కాదు ఒక మరణం తప్ప



**–న్యాయ సహాయ, సామాజిక అవగాహన కేంద్రం, అడ్వకేట్ రాజలింగు మోతె...**

**మంచిర్యాల, డిసెంబర్ 09 (మన వార్త ప్రతినిధి):**జీవితం అనేది అనిశ్చితితో నిండిన ఒక అద్భుత ప్రయాణం. మనం చూసే ప్రపంచం, అనుభవించే సందర్భాలు, మనసులో కలిగే భావాలు, ఇవన్నీ కాలంతోపాటు మారుతూ ఉంటాయి. శాశ్వతమని అనిపించే అనేక విషయాలు కూడా క్రమంగా మన చేతుల్ని జారిపోతాయి.నిజీవితంలోని తాత్కాలిక క్షణాలునిమన జీవితంలో ప్రతిక్షణం మార్పుతో నిండి ఉంటుంది. ఈ రోజు మనస్సులో ఉన్న ఆనందం రేపటికి ఉండకపోవచ్చు. ఈ రోజు ఎదురైన కష్టం కూడా కొన్ని రోజుల తర్వాత జ్ఞాపకమై మిగిలిపోతుంది. పరిస్థితులు ఎలా ఉన్నా అవి శాశ్వతం కావు. జీవితం నిరంతర ప్రవాహం, ఆగని గమనం.నిసంబంధాలు, సంపద, విజయాలు ఇవన్నీ తాత్కాలికమేనిమనిషిని బలపరచేది సంబంధాలు, ఆదరించేది ప్రేమ, ప్రోత్సహించేది విజయాలు. కానీ ఇవన్నీ కాలానుగుణంగా మారిపోతాయి. మనుషులు వస్తారు, వెళ్తారు. సంపద, పదవులు, కీర్తి –ఇవి మన జీవితాన్ని అందంగా మార్చగలిగినా, శాశ్వతంగా మనతో ఉండవు.నిశాశ్వత సత్యం మరణంనిఈ ప్రపంచంలో తప్పించరాని ఏకైక సత్యం మరణం. అది మనందరినీ సమానంగా చూసే గొప్ప సమన్వయకారి. పుట్టిన ప్రతి మనిషి జీవితంలో చివరగా ఎదుర్కోవాల్సిన దారిలా అది నిలుస్తుంది. ధనం, బలం, శక్తి ఏవి మరణాన్ని ఆపలేవు. అందుకే మరణమే మనిషి జీవితంలోని శాశ్వతమైన నిజం.నిమరణాన్ని తెలుసుకోవడం అంటే జీవితాన్ని అర్థం చేసుకోవడంనిమరణం అనివార్యం అని తెలుసుకున్నపుడు మనిషి మరింత వినయంతో నిండిపోతాడు. లోపల ఉన్న అహంకారం కరుగుతుంది. మనం ప్రేమకు, క్షమకు, మంచితనానికి విలువ ఇవ్వడం ప్రారంభిస్తాం. ప్రతి రోజు చివరి రోజు కావొచ్చనే భావన మనలో ఉన్న మంచిని వెలికి తీస్తుంది. జీవితం తాత్కాలికమని తెలుసుకోవడం, దానికి అర్థం పరచడమే.నితాత్కాలికతే జీవితాన్ని అందంగా చేస్తుందినిసూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు మారే రంగుల్లా మన జీవితం కూడా వరుస మార్పులతో నిండిపోయి ఉంటుంది. ఈ మార్పుల వల్లే జీవితం అందంగా ఉంటుంది. శాశ్వతం కానందునే ప్రతి క్షణం విలువగాను, ప్రత్యేకంగాను మారుతుంది.నిముగింపునిజీవితంలో ఏది శాశ్వతం కాదుడ ఒక మరణం తప్ప.నిఈ సత్యం మనల్ని భయపెట్టడానికి కాదు, మన జీవితాన్ని ప్రేమించడానికి, మనసులో ఉన్న మంచిని వెలికి తీయడానికి, ప్రతిక్షణాన్ని అర్థవంతంగా మార్చడానికి గుర్తుచేస్తుంది.నితాత్కాలికమైన ఈ జీవనయాత్రను మన మంచితనంతో అందంగా మార్చడం మనిషి చేతుల్లోనే ఉంది.



## ఇంటి పన్ను వసూలు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

**–ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**–వివిధ అంశాలపై సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ – 09** సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇంటి పన్ను వసూలు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇంటి, నీటి పన్ను వసూలు, ట్రేడ్ లైసెన్స్, తడి, పొడి చెత్త సేకరణ, వివిధ అభివృద్ధి పనుల పురోగతి, సిబ్బంది, వాహనాల అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇప్పటిదాకా ఇంటి, నీటి పన్ను వసూలుపై ఆరా తీశారు. అధికారులు, సిబ్బందితో ఒక ప్రణాళిక ప్రకారం వసూలు చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో తడి, పొడి చెత్త సేకరణ, ఎన్ని ట్రాక్టర్లు, ఆటోలు ఉన్నాయి? సెగ్రిగేషన్ చేసే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ప్రారంభించిన రోడ్లు, మురుగుకాలువలు, జంక్షన్ల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో షేటర్ల వివరాలపై ఆరా తీశారు. ట్రేడ్ లైసెన్స్, మెప్మా పరిధిలో మహిళా సంఘాల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, డీటీసీపీఓ అన్సార్, డీఈలు, టీపీవోలు తదితరులు పాల్గొన్నారు.



## విజయ ర్యాలీని తలపించిన పడకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దోకూరి సునీత ఇంటింటి ప్రచార ర్యాలీ

**కల్వకుర్తి డిసెంబర్ 9 మన వార్తా ప్రతినిధి** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దోకూరి సునీత ఇంటింటి ప్రచార ర్యాలీ ఒక విజయ ర్యాలీల తలపించింది. పడకల్ గ్రామంనుండివందలాదిమంది సర్పంచ్ అభ్యర్థి అయినా దోకూరి సునీతకు జేజేలు చెబుతూ భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన దోకూరి సునీతను గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీతోనే తమ గ్రామ అభివృద్ధి జరుగుతుందని పడకల్ గ్రామ ప్రజలు అన్నారు.ఈ సందర్భంగా పడకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దోకూరి సునీత మాట్లాడుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా నిరుపేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని పేదలకు అందుతున్నాయని షాదీ ముబారక్.కళ్యాణ లక్ష్మి.ఇందిరమ్మ ఇండ్లు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మహిళా శక్తి ద్వారా రుణాలు ఇచ్చి ప్రతి రంగంలో ప్రోత్సహించడం మహిళలకు ఉపాధి కల్పించడం అలాగే గ్రామంలో సి.సి రోడ్లు.అండర్ గ్రౌండ్ డ్రైనేజ్. ఎన్నో అభివృద్ధి పనులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేయించడం జరుగుతుందని ఆయన సహకారంతో పడకల్ గ్రామాన్ని అన్ని గ్రామాలకు కెల్లా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే బాధ్యతగా ముందుకెళ్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పడకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# ప్రశాంత వాతావరణం లో పంచాయతీ ఎన్నికలు



**సి ఐ నీలం రవి కొడిమ్యాల: డిసెంబర్ 09 మన వార్త ప్రతినిధి** సి ఐ నీలం రవి ఆధ్వర్యంలో పోలీస్ వారు కొడిమ్యల మండల కేంద్రం లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు రాబోయే ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి భద్రతా ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని ప్రజల్లో నమ్మకం కలుగజేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు పోలీసు బృందం స్థానికులను కలిసి శాంతి భద్రతల కోసం సహకారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. స్వేచ్ఛా, న్యాయసమ్మతమైన ఎన్నికల కోసం కోడిమ్యాల పోలీసులు పూర్తిస్థాయి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకున్నారు.

# ప్రజా సేవే ముఖ్యంగా పని చేస్తా : ఈదునూరి తిరుమల ప్రవీణ్

**– కన్నూర్ గ్రామ 6 వ వార్డు మెంబర్ గా ఆశీర్వదించండి...**

**– గ్యాస్ పొయ్యి గుర్తు కి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి...**

**కమలాపూర్ డిసెంబర్ 09 మన వార్త ప్రతినిధి** కమలాపూర్ మండల పరిధిలోని కన్నూర్ గ్రామ పంచాయితీ 6 వ వార్డు మెంబర్ గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్న అని ఈదునూరి తిరుమల ప్రవీణ్ అన్నారు. కన్నూర్ గ్రామంలో ఎలాంటి విభేదాలు లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవే ముఖ్యంగా తాను పనిచేస్తానని ఆమె అన్నారు.



కన్నూర్ గ్రామపంచాయతీ 6 వ వార్డు మెంబర్ గా తనకు కన్నూర్ గ్రామ 6 వ వార్డు ఓటర్లు తనని ఆశీర్వదించి తనకి అవకాశం ఇస్తే ఎల్లవేళలా ప్రజలకి అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేసుకుంటానని వారు అన్నారు. అధికారం కోసం కాదని అభివృద్ధి కోసం పని చేస్తానని కన్నూర్ గ్రామ 6 వ వార్డు ఓటర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని వారు ఈ సందర్భంగా కన్నూర్ గ్రామ 6 వ వార్డు ఓటర్లు ఆశీర్వదించాలని వారు ఈ సందర్భంగా తెలిపారు.




## గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి సైలెంట్ పీరియడ్ అమలు

**–ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు పటిష్ఠ బందోబస్తు ...**

**–ఎన్నికలు పూర్తయ్యే వరకు 163 బి ఎన్ ఎస్ ఎస్(144 సెక్షన్) అమల్లో...**

**–శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు...**

**మధిర రూరల్ సీఐ మధునిమధిర,డిసెంబర్ 9(మన వార్త):**గ్రామ పంచాయతీ ఎన్నికలు మొదటి విడతగా మధిర, బోనకల్,ఎర్రుపాలెం మండలాల్లో 11-12-2025 న జరగనున్న నేపథ్యంలో, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,పోలింగ్ కేంద్రాలు సీసీ కెమెరాల నిఘా లో ఉంటాయని తెలిపారు.పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి 9,12,2025 సాయంత్రం 5 గంటల నుండి పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని తెలిపారు.ఈ సమయంలో సభలు, సమావేశాలు,ఇంటింటా ప్రచారం పూర్తిగా నిషేధమని తెలిపారు.ఎంసీసీ (మోడల్ కోడ్ అఫ్ కండక్ట్) ఉల్లంఘనలు జరిగితే ఎన్నిక రద్దు అయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో మద్యం, డబ్బుల పంపిణీ చేసినా, గొడవలు లేదా అల్లర్లు సృష్టించినా వారిపై వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల నిర్వహణ కోసం మూడు అంచెల భద్రతా వ్యవస్థతో మొత్తం 3 మండలలో కలిపి 650 మంది పోలీసు సిబ్బందిని నియమించి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ మధు పేర్కొన్నారు.ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఈ బందోబస్తు కొనసాగుతుందని అన్నారు.ఎన్నికలు ముగిసే వరకు 163 బి.ఎన్.ఎస్.ఎస్(144 సెక్షన్) అమల్లో ఉంటుందని, ముగ్గురికి మించి గుంపులుగా ఉండడం నిషేదమని తెలిపారు.సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు,అసత్య సమాచారం,వదంతులు వ్యాప్తి చేసే వారి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే విధంగా సోషల్ మీడియా దుర్వినియోగం జరిగితే సంబంధిత వ్యక్తులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ర్యాలీలు లేదా ఏ విధమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. ఇతర ప్రాంతాల నుండి ప్రచారానికొచ్చిన వారు స్థానికంగా ఉండకూడదని, 09-12-2025 సాయంత్రం 5 గంటలులోపు ఖాళీ చేయాలని ఆదేశించారు.




# అంగడి కిష్టాపూర్ అభివృద్ధి ధ్యేయం - కొండల్ రెడ్డి

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 9, ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం అంగడి కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న కొండల్ రెడ్డి,మంగళవారం ఉదయం ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ, గ్రామస్తులు నాకు ఒక అవకాశం ఇవ్వాలని నాకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అలాగే మా ప్యానల్ వార్డు సభ్యులకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు, నాయకుడిగా కాదు సేవకుడుగా మీ ముందుకు వస్తున్నానని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి కృషి చేస్తానని, ముఖ్యంగా విద్య వైద్యం ఉపాధి కల్పనపై దృష్టి సారించి, గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని, గ్రంథాలయం ఏర్పాటుతోపాటు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిస్తానని, సీసీ కెమెరాలు, వైకుంఠ రథం, బతుకమ్మ కుంట వద్ద మెట్ల నిర్మాణం, అలాగే యువత క్రీడలకు మైదానం తో పాటు జిమ్ ఏర్పాటు చేస్తానని, నాకు మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు,అనంతరం మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్, మాట్లాడుతూ కొండల్ రెడ్డి, యువకుడు విద్యావంతుడు, గుణవంతుడు సహనశీలి సేవ తత్పరుడు సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ఎన్నో సంవత్సరాలుగా జనరల్ సీటు రాకపోవడం వల్ల సర్పంచ్ గా బరిలో నిలువకపోవడం జరిగిందని గతంలో బీసీ అభ్యర్థులకు తన వంతు సహాయ సహకారాలు అందించిన కొండల్ రెడ్డి ఇప్పుడు జనరల్ సీటు వచ్చిన కారణంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడని, పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా కొండల్ రెడ్డిని గెలిపించుకోవాలని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఒక చక్కటి అవకాశం అని, ప్రతి ఒక్కరూ ఉంగరం గుర్తుపై ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో పాల్గొని ఓటు వేయాలని కోరారు.



## కొమురవెల్లి లో జరిగిన చోరీ కేసు పోలీస్ అధికారులు వేగంగా ఛేదించి, నిందితుడిని అరెస్టు




**– స్టేషన్ హౌస్ ఆఫీసర్,నికొమురవెల్లి పోలీస్ స్టేషన్...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 9, ( మన వార్త ప్రతినిధి )** కొమురవెల్లి 29.11.2025 న ఓ మహిళపై స్నాచింగ్ సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, విచారణను ప్రారంభించారు. విచారణలో భాగంగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి, ఆధారాలను సేకరిస్తూ నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.నినినమ్మకమైన సమాచారం ఆధారంగా పోలీసులు నిందితుడు తిగుళ్ల రాజనీకాంత్ ను అరెస్టు చేశారు. విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకోగా, అతని వద్ద నుండి దొంగిలించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరచగా, జ్యూడిషియల్ రిమాండ్‌లోకి పంపించారు.నినిప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నట్లు ( ఎస్ హెచ్ ఓ ) తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న 384 క్వాటర్ల మద్యం సీజ్..



**నార్సింగి డిసెంబర్ 09 (మన వార్త ప్రతినిధి)**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి మండల ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ సభ్యులైన ఆర్.ఐ శ్రీధర్, ఏఎస్ఐ మిస్బాహ్ ఉద్దీన్, వీడియో గ్రాఫర్ వేణు గోపాల్ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో నార్సింగి – మీర్జా పల్లి మార్గంలో మధ్యాహ్నం 3 గం లకు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక కారులో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 5 కార్టన్ల మద్యం క్వార్టర్లు (2 ఐబీ, 3 మాక్ డవల్స్) ను పట్టుకున్నారు. అనంతరం నార్సింగి – నర్సంపల్లి మార్గం లో తనిఖీలు నిర్వహిస్తుండగా 4:20 గం లకు నర్సంపల్లి వైపు వెళుతున్న ఆటో ను తనిఖీ చేశారు. ఆటోలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 3 కార్టన్ల ఐబీ క్వార్టర్ మద్యం బాటిళ్లు, 1 కార్టన్ కింగ్ ఫిషర్ బీర్ బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలో స్వాధీనం చేసుకున్న మొత్తం 69.12 లీటర్లు ఉన్న 8 క్వార్టర్ల మద్యం (384 క్వార్టర్లు) 7.8 లీటర్లు ఉన్న 1 కార్టన్ బీర్లు (12) మద్యాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించగా, పంచనామా నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా మద్యం తరలిస్తున్న కారు డ్రైవర్, ఆటో డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బీమరి సృజన తెలిపారు.

# ఘనంగా సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు

**మందమర్రి, డిసెంబర్ 09 (మన వార్త ప్రతినిధి)**పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొల్లూరి లక్ష్మణ్, పైడిమల్ల నర్సింగ్ మాట్లాడుతూ, సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన గొప్ప నాయకురాలని, ఒక ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతున్నదని తెలిసి కూడా తెలంగాణ ఇచ్చిన గొప్ప తల్లి సోనియా గాంధీ అని అన్నారు. తెలంగాణ కోసం1400 మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని, బలిదానాలకు చలించిపోయి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని అన్నారు. ప్రధాన మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అని తెలిపారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు ఎండి పాషా, మంకు రమేష్, మంద తిరుమల్, మాయ తిరుపతి, గోగుల రాజయ్య, ఎండి సుకుర్, కనకం రాజు, బుర్ర ఆంజనేయులు, బూడిద శంకర్, జమల్పూరి నర్సోజి, బండి శంకర్ గౌడ్, ఎర్ర రాజు, వడ్లూరు సునీల్ కుమార్, రాయబారపు కిరణ్, వెంకటేష్, సామ్యూల్, కిరణ్, లక్ష్మణ్, రాజేష్, శ్రీనివాస్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## తొలి విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా బందోబస్తు – ఎస్. పి. రోహిత్ రాజ్, ఐ.పి.ఎస్.



**కొత్తగూడెం, డిసెంబరు 9. (మన వార్త ప్రతినిధి):**జిల్లాలో జరుగుతున్న తొలి విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐ.పి.ఎస్. తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్పీ వివరాల ప్రకారం, జిల్లాలో మొత్తం 320 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 1510 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. వీటిలో సాధారణ కేంద్రాలు 723, సమస్యాత్మక కేంద్రాలు 157, అత్యంత సమస్యాత్మక కేంద్రాలు 24, క్రిటికల్ కేంద్రాలు 16, కాగా మావోయిస్టు ప్రభావిత కేంద్రాలు 590గా గుర్తించినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు సుమారు 1700 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు విధుల్లో నియమించినట్లు ఎస్పీ చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం అన్ని పోలీసు అధికారులు, సిబ్బంది కట్టుదిట్టంగా పర్యవేక్షణ నిర్వహించాలనే ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ రోహిత్ రాజు విజ్ఞప్తి చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా నగదు, మద్యం లేదా ఇతర వస్తువులు పంపిణీ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరపాలి...



**చిన్న శంకరంపేటని డిసెంబర్ 9 (మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట నిగ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసేవారు రోజువారీగా ఖర్చుల లెక్కలు పక్కాగా తెలుపవలసి ఉంటుందని ఎన్నికల అధికారి దామోదర్ తెలిపారు మంగళవారం మండలంలోని రాధాశం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు సర్పంచ్ అభ్యర్థులు 1,50 లక్షలు వార్డు సభ్యులు 30 వేలు మించకుండా ఖర్చు చేయవలసి ఉంటుందన్నారు ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చులు బ్యాంకు ఖాతా ద్వారా లావాదేవీలు జరపాలని తెలిపారు ఎస్సై నారాయణ గౌడ్ మాట్లాడుతూ ఓటర్లను మద్యం డబ్బులకు ప్రలోభ పరచకూడదని అక్రమంగా మద్యం తరలించిన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రభుదాస్ ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు వాడు అభ్యర్థులు పాల్గొన్నారు

# వ్యవసాయ నిరుద్యోగ యువతకు నాబార్డ్ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు

**జమ్మికుంట, డిసెంబర్ 09( మన వార్త ప్రతినిధి):**అగ్రి-క్లినిక్ మరియు అగ్రి-బిజినెస్ సెంటర్ పథకం పైన శిక్షణా నైపుణ్య కార్యక్రమం నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) అధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం లో నిర్వహించారు.నిఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ వ్యవసాయ గ్రాడ్యుయేట్లు, డిప్లొమా హోల్డర్లు మరియు వ్యవసాయ సంబంధిత కోర్సులు చేసిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు.అదేవిధంగా ప్రైవేట్ అగ్రి-క్లినిక్‌లు మరియు అగ్రి-బిజినెస్ సెంటర్‌ల ద్వారా రైతులకు వ్యవసాయంలో మెరుగైన సలహాలు మరియు సేవలను అందించడం, తద్వారా వ్యవసాయ ఉత్పాదకత మరియు రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా వ్యవసాయంలో కొత్త సాంకేతిక పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నాబార్డ్ ద్వారా సబ్సిడీ అందించబడుతుందని, ప్రాజెక్ట్ వ్యయంలో 44 సబ్సిడీ మహిళలకు, ఎస్సి ,ఎస్టి అభ్యర్థులకు మరియు ఈశాన్య, కొండ ప్రాంతాల వారికి లభిస్తుందన్నారు.నిఇతరులకు 36 సబ్సిడీ లభిస్తుంది.ఒక వ్యక్తి ప్రాజెక్ట్‌కు గరిష్టంగా రూ 20 లక్షలు, ఐదుగురు సభ్యుల గ్రూప్ ప్రాజెక్ట్‌కు రూ,100 లక్షల వరకు ప్రాజెక్ట్ వ్యయం ఉందని తెలిపారు.కేవికే ప్రధాన కార్యదర్శి విజయ్ గోపాల్ రెడ్డి మరియు ప్రధాన శాస్త్రవేత్త డా ఎన్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలను యువత ఉపయోగించుకోవాలని భవిష్యత్తు లో మంచి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు.కేవీకే వ్యవసాయ విస్తరణ విభాగ శాస్త్రవేత్త డా ఎల్ మహేష్ మాట్లాడుతూ కేవీకే నోడల్ శిక్షణా కేంద్రం గా 2017 నుండి ఇప్పటి వరకు 5 బ్యాచ్ లో 101 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్, నాబార్డ్ బ్యాంక్ అధికారులు, కేవీకే శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భాస్కర్ కు టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రామస్వామి సపోర్ట్

**కల్వకుర్తి డిసెంబర్ 9 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం లోని కురిమిద్ద గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భాస్కర్ మద్దతుగా సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు రామస్వామి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామస్వామి మాట్లాడుతూ కురిమిద్ద గ్రామంలో



అందర్నీ కలుపుకొని పోయే వ్యక్తి భాస్కర్ అని అలాంటి వ్యక్తి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందని తన మద్దతు అతనికి ఇవ్వడం జరుగుతుందని. అధిష్టానం లో కాంగ్రెస్ పార్టీ ఉందని కురిమిద్ద గ్రామ సర్పంచ్ అభ్యర్థి గెలిస్తే గ్రామ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అంతేకాక మన ప్రాంత ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండడం గ్రామానికి నిధులు తేవచ్చని కురిమిద్ద గ్రామానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భాస్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించడానికి తన మద్దతు ప్రకటించడమే కాక భారీ ఆధిక్యం వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్మల శ్రీకాంత్. మరియు కురుమిద్ద కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భాస్కర్,మాజీ సర్పంచ్ లు దామోదర్, శేఖర్,రవి మరియు కురుమిద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవ సర్పంచ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి...

**చిన్న శంకరంపేట డిసెంబర్ 9 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలోని తురకల మాందాపూర్ తాండ సర్పంచ్ అశోక్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు కలిశారు, ఈ సందర్భంగా నూతనంగా సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన అశోక్ నాయక్ ను ఆయన శాలువాతో సన్మానించారు, గ్రామంలో ఏ



సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని గ్రామ సమస్యలన్నీ తన సమస్యలుగా భావించి గ్రామాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించి కృషి చేస్తానని మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు, ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ నాయక్ మాట్లాడుతూ తురకల మాదాపూర్ తాండ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావుల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తారని పలు గ్రామ సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోయారు, గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జంగారాయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్లు శ్రీమాన్ రెడ్డి, రాజిరెడ్డి, యాదవరావు, తిగుళ్ల బిక్షపతి, చిరంజీవి, తోట లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీకి రెండు బస్సుల కొనుగోలుకు 80 లక్షల ప్రతిపాదన

**–జిల్లా కలెక్టర్కు ఎంపీ వంశీకృష్ణ లేఖ...**

**మంచిర్యాల, డిసెంబర్ 09 (మన వార్త ప్రతినిధి):** జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్ విద్యార్థులు, అధ్యాపక సిబ్బందికి అత్యవసరమైన రవాణా సదుపాయాలను మెరుగుపరచడానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కీలక చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో రెండు బస్సుల కొనుగోలుకు మొత్తం 80 లక్షలు ఎంపిఎల్ఏడిఎస్ నిధుల నుంచి మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్కు ఎంపీ వంశీకృష్ణ అధికారికంగా లేఖ సమర్పించారు. ఎంపీ వంశీకృష్ణ సమర్పించిన లేఖలో ప్రస్తుతం ఒక్క బస్సు అంచనా వ్యయం 40 లక్షలు, రెండు బస్సుల కోసం మొత్తం 80



లక్షలు అవసరమని పేర్కొన్నారు. ఈ బస్సులు మెడికల్ విద్యార్థులు, ఇంటర్న్లు, అధ్యాపక సిబ్బంది ప్రతిరోజూ ఎదుర్కొనే రవాణా సమస్యలను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ బస్సులు ఉపయోగపడే ముఖ్య అంశాలు. విద్యార్థుల క్లినికల్ పోస్టింగ్స్, అకడమిక్ ఫీల్డ్ విజిట్స్ గ్రామీణ వైద్య శిబిరాలు, మెడికల్ అవుట్రిచ్, అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో విద్యార్థులు, సిబ్బందికి రోజువారీ రవాణా, మెడికల్ కాలేజీ అభివృద్ధి, విద్యార్థుల శిక్షణా ప్రమాణాల పెంపు, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణలో ఈ బస్సులు కీలకమని లేఖలో పేర్కొన్నారు. నిమెడికల్ రంగానికి తక్షణ అవసరమైన ఈ సౌకర్యాన్ని ఆలస్యం చేయకుండా త్వరితగతిన ఎంపిఎల్ఏడిఎస్ నిధుల మంజూరు, విడుదల ప్రక్రియను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ను ఎంపీ వంశీకృష్ణ కోరారు.

## కెసిఆర్ దీక్ష ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

**–చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్...**

**మందమర్రి, డిసెంబర్ 09 (మన వార్త ప్రతినిధి):** కేసీఆర్ దీక్ష ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన డిసెంబర్ 9న, విజయ్ దివస్ చారిత్రక నేపథ్యాన్ని స్మరించుకుంటూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పాలభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ, విజయ్ దివస్ అనేది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ ఉ



ద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నవంబర్ 29న, ఆమరణ దీక్ష మొదలుపెట్టిన తర్వాత డిసెంబర్ 9న, తెలంగాణ రాష్ట్ర ఇస్తున్నట్లుగా ప్రకటన వెలువడిన తర్వాత తన 11 రోజుల దీక్ష విరమించారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక మలుపని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ తో పాటు స్థానిక నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టి.డబ్ల్యూజె.ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సంయుక్త కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్ట్ టి. రమేష్ రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, డిసెంబర్ 9 మన వార్త :** కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ భవన్లో సోమవారం నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టి.డబ్ల్యూజె.ఎఫ్) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడవ మహాసభలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని సీనియర్ జర్నలిస్ట్ టి. రమేష్ను మరోసారి ఏకగ్రీవంగా సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం కొనసాగుతున్న పోరాటంలో ఎప్పటికప్పుడూ ముందుండి కృషి చేస్తానని తెలిపారు. తాను మళ్లీ బాధ్యతలు చేపట్టే అవకాశాన్ని కల్పించిన ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు & రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య, రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, అలాగే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జర్నలిస్టులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా మహాసభలో అనేక మంది జర్నలిస్టులు, ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం డబ్బు తరలిస్తే కఠిన చర్యలు తప్పవు...



**ఎస్సై నారాయణ గౌడ్ చిన్న శంకరంపేట డిసెంబర్ 9 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలో సుమారు 200 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు, చిన్న శంకరంపేట మండలంలో ఎఫ్ ఎస్ టి, తో పాటు వివిధ తనిఖీ బృందాలు మండలంలో మొత్తం 200 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు స్వాధీనం చేసుకున్న మద్యాన్ని మొత్తం స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా ఎస్సై నారాయణ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎవరు కూడా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమ మద్యం అక్రమ డబ్బును తరలిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు, ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణము జరుపుకోవాలని ప్రజలు సహకరించాలని ఆయన. ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణ గౌడ్ బృందం డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్ బృందాలు పాల్గొన్నారు.

## దేవాలయ చైర్మెన్ కు సన్మానం..



**జమ్మికుంట, డిసెంబర్ 09( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంటలోని శ్రీ దుబ్బమల్లిఖార్జున స్వామి దేవాలయ చైర్మెన్ గా నియమితులైన ముద్దమల్ల రవీందర్ ను మంగళవారం కాంగ్రెస్ నాయకులు,సీనియర్ నాయకుడు పొనగంటి మల్లయ్య, పొనగంటి రవీందర్,పొనగంటి విష్ణువర్ధన్,మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అంతకముందు మల్లికార్జున స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి..



**జమ్మికుంట, డిసెంబర్ 09( మన వార్త ప్రతినిధి):** జరగబోయే పంచాయితీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని హుజరాబాద్ డివిజన్ ఏసిపి వాసంశెట్టి మాధవి ప్రజలకు సూచించారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి, మడిపల్లి గ్రామాలలో సోమవారం సీఐ రామకృష్ణ అధ్వర్యంలో బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కాకుండా అభ్యర్థులు జాగ్రత్తలు పాటించాలని ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ మాధవి తో పాటు సీఐ రామకృష్ణ, ఎస్సై నాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు ఆటంకం కలిగించే ఏ పనిని అయిన అడ్డుకుంటాం..

**–మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, డిసెంబర్ 09( మన వార్త ప్రతినిధి):** ప్రజలకు అన్యాయం, ఆటంకం కలిగించే పనులను ఆదుకుంటామని ప్రజలు ధైర్యంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం 13 వార్డుకు చెందిన వారు ఫిర్యాదు మేరకు మున్సిపాలిటి పరిధిలోని ఆబాది జమ్మికుంటలో 10 ఫీట్లతో నిర్మించాల్సిన కాలువను కేవలం 4ఫీట్లతో నిర్మిస్తున్నారని ఫిర్యాదు అందడంతో వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కాలువను జేసీబీ సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమయ్యే కాలువను అధికారికంగా 10 ఫీట్లతో నిర్మించకుండా 4ఫీట్లతో కట్టడం సరికాదని, ఈ కాలువ నుండి కెనాల్ నీళ్లు ప్రవహిస్తాయని అటువంటి వాటిని 10ఫీట్లతో నిర్మించాలని టౌన్ ప్లానింగ్




అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, రాజ్ కుమార్ , దీపిక, శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, వార్డు ఆఫీసర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎన్నికల నియామావళి ఉల్లంఘన ఇద్దరు పై కేసు నమోదు



**–కోహెడ ఎస్సై పి అభిలాష్...**

**కోహెడ డిసెంబర్ 09 (మన వార్త రిపోర్ట్ )** సిద్దిపేట జిల్లా కోహెడలోని ఎస్సై అభిలాష్, జి రాజు, పిసి డి. శ్రీధర్, పిసి వెంకటేశ్వరపల్లి గ్రామంలోని షెరాలినగర్ హౌస్ వద్ద అక్రమంగా మద్యం నిల్వ చేసినట్లు విశ్వసనీయ సమాచారం ఆధారంగా, సుమారు 6 గంటల సమాయంలో పోలీస్ బృందం సంఘటనా స్థలానికి చేరుకొని షేక్ షరీఫ్ తండ్రి వోలి, వయస్సు 36 సంవత్సరాలు ఇంట్లో తనిఖీ చేసిన తర్వాత, మద్యం దొరికింది. 1. షేక్ షరీఫ్ తండ్రి వోలి, వయస్సు 36 సంవత్సరాలు, షెరాలి నగర్ వెంకటేశ్వరపల్లి గ్రామం. 2. షేక్ అక్బర్ తండ్రి వోలి, వయస్సు 33 సంవత్సరాలు, షెరాలి నగర్ , వెంకటేశ్వరపల్లి గ్రామం,కావున కోహెడ మండల పరిధిలోని ప్రజలందరికీ తెలుపునది ఏమనగా ఏ ఒక్కరు కూడా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకుని కేసు నమోదు చేయబడుతుంది కావున ప్రజలందరూ ఎన్నికలు సజావుగా జరుపుకోవడానికి అందరూ కూడా స్వేచ్ఛ వాతావరణం లో తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మరియు జరుపుకోవడానికి అందరూ కూడా స్వేచ్ఛ వాతావరణం లో తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోహెడ ఎస్సై అభిలాష్ తెలిపారు..

# పొట్టను లవంగంతో కరిగించవచ్చు..!



ఈ మధ్యకాలంలో జీవన విధానం, మారిన ఆహారపు అలవాట్లు కారణంగా మన శరీరం మన కంట్రోల్ లేకుండా పోతుంది.మరీ ముఖ్యంగా అధిక బరువు, పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం, మధుమేహం, గుండె జబ్బులు చుట్టుముడుతూ ఉన్నాయి.అందులోను వందలో 90 మంది పొట్టచుట్టూ కొవ్వు పేరుకుపోయి,అధిక బరువు సమస్యను ఎదుర్కొంటు ఉన్నారు.వీరికి ఆరోగ్యం క్రమంగా దెబ్బతినడమే కాకుండా,అందం కూడా తగ్గుతూ ఉంటుంది.ఇలాంటి సమస్యలన్నీ దూరం చేయడానికి మనకు ప్రకృతిలో లభించే కొన్ని పదార్థాలు అద్భుతంగా పనిచేస్తాయి.అందులో భాగంగా లవంగం చాలా బాగా ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.మీరు కూడా ఇలాంటి సమస్యతో బాధపడుతూ ఉన్నారా..ఇంకెందుకు ఆలస్యం లవంగాలను ఎలా ఉపయోగించాలో,వాటి ప్రయోజనాలు ఏంటో మనము తెలుసుకుందాం పదండి.. సాధారణంగా లవంగాలను మసాలా దినుసులతో తయారుచేసే ఆహార పదార్థాలలో మాత్రమే వాడుతూ ఉంటాము.కానీ రోజుకు రెండు లవంగాలను కషాయం రూపంలో కానీ,పొడి చేసి స్మూతీలపైన,సలాడ్లపై చల్లి తీసుకోవడం వల్ల,పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు క్రమంగా కరుగుతూ వస్తుంది.ఎందుకంటే.. లవంగాల్లో యాంటీఆక్సిడెంట్స్,యాంటీ ఒబెసిటీ, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా లభిస్తాయి. ఫ్లేవనాయిడ్స్,ఫెనోలిక్,విటమిన్ %జ% లు కూడా విరివిగా దొరుకుతాయి.వీటిని క్రమం తప్పకుండా రోజూ తీసుకోవడంతో,మన శరీరంలో ఉన్న వ్యర్థాలను,చెడు కొవ్వులను ఈజీగా తొలగిస్తాయి.దీనితో పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కరగడమే కాకుండా,ప్రాణాంతకమైన వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి. అంతేకాక మన పొట్ట లోపల ఆరోగ్యంగా ఉందో లేదో మనం తెలుసుకోలేము.అందువల్ల లవంగాల వంటివి రోజుకు రెండు చొప్పున తీసుకోవడంతో,అవి పొట్టలోపల అంతా క్లీన్ చేస్తాయి.జీర్ణక్రియ వేగవంతం అవుతుంది.


## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవాల్సిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో మన వార్త దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పత్రికా ప్రకటన

**CERTIFICATES MISSING**

శిక శివాని, తండ్రి: స్వామి కి తెలంగాణ రాష్ట్ర నర్సులు, మంత్రసానులు, సహాయక నర్సు-మిడ్‌వైవ్‌లు మరియు ఆరోగ్య విజిటర్ కౌన్సిల్ నాకు జారీ చేసిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ నేను 05-11-2025 రోజున ఇల్లందకుంట నుండి జమ్మికుంటకు ప్రయాణిస్తున్నప్పుడు పోగొట్టుకున్నాను. నేను ఎంత ప్రయత్నించినా అది దొరకలేదు. ఎవరికైనా దొరికితే సెల్: 8919835279 ఇవ్వగలరు .


## ఉదయాన్నే ఖాళీ కడుపుతో నిఫ్రూట్ జ్యూస్ తాగుతున్నారా..?

ఉదయాన్నే నిద్రలేచిన తర్వాత మనమందరం ఆరోగ్యకరమైన, రిఫ్రెష్‌గా ఏదైనా తినాలని లేదా త్రాగాలని కోరుకుంటాము. అటువంటి పరిస్థితిలో మనలో చాలా మంది ఉదయం ఖాళీ కడుపుతో ఫ్రూట్ జ్యూస్ తాగడం ద్వారా రోజును ప్రారంభిస్తారు. తాజా పండ్లతో చేసిన జ్యూస్ మంచి రుచిని కలిగి ఉంటుంది. పోషకాలు కూడా పుష్కలంగా లభిస్తాయి. అందువల్ల మీరు ఖచ్చితంగా ఫ్రూజ్ జ్యూస్ తాగాలి. కానీ, మీరు ఇలాంటి అలవాట్ల కారణంగా చేసే చిన్న చిన్న పొరపాట్లు మీకు ప్రయోజనం కంటే.. ఎక్కువ హాని కలిగించవచ్చు. అవును, మీరు ఖాళీ కడుపుతో పండ్ల రసం తాగితే, అది మీకు హానికరం. ఖాళీ కడుపుతో జ్యూస్ తాగడం వల్ల మీకు ఎలాంటి హాని కలుగుతుందో ఇక్కడ తెలుసుకుందాం. అన్ని రకాల పండ్లలో ఫైబర్ ఉంటుంది. ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది రక్తంలోకి చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. కానీ పండ్ల రసంలో ఫైబర్ ఉండదు. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించలేదు. ఈ కారణంగా రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. ఇదీ కాకుండా, పండ్ల రసంలో ఎక్కువ చక్కెర ఉంటుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయి కూడా పెరుగుతుంది. ఎకానీ, అది కూడా సమానంగా త్వరగా పడిపోతుంది. దీని కారణంగా శక్తి లేకపోవడం, అలసటగా అనిపిస్తుంది.ఫైబర్ ప్రేగులలో ఆహారాన్ని సులభంగా తరలించడంలో సహాయపడుతుంది, దీని కారణంగా ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. మలబద్ధకం వంటి సమస్య ఉండదు. కానీ పండ్ల రసాలలో ఫైబర్ ఉండదు. దీని కారణంగా అవి జీర్ణక్రియకు సహాయపడవు.

# శరీరాన్ని బలంగా మార్చే ఎండుద్రాక్ష



విటమిన్లు ఇ, సి, కె, బి, ఎ కాకుండా ఎండుద్రాక్షలో ఐరన్, బి-కాంప్లెక్స్‌తో సహా అనేక ముఖ్యమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఎండుద్రాక్ష కరిగే ఫైబర్‌కు మంచి మూలం. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. కడుపు సమస్యలను తగ్గిస్తుంది. ఎముకల బలానికి తోడ్పడుతుంది. శరీరంలో ఐరన్ లోపాన్ని తొలగిస్తుంది. ఇది దంతాలు, ఎముకలను కూడా బలపరుస్తుంది. చర్మ సంరక్షణలో కూడా ఎండుద్రాక్ష ఎంతగానో తోడ్పడుతుంది. ఎండుద్రాక్షలో ఉండే యాంటీ-ఆక్సిడెంట్లు వృద్ధాప్యాన్ని పెంచే హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఎండుద్రాక్ష పూర్తి ప్రయోజనాలను పొందడానికి, మీరు ఐదు నుండి ఆరు గంటల పాటు నీటిలో నానబెట్టిన 5 నుండి 6 ఎండుద్రాక్షలను తినాలి. నానబెట్టిన ఎండుద్రాక్ష మీ శరీరానికి మరింత మేలు చేస్తుంది. ఎండు ద్రాక్షలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు నోటి దుర్వాసనను పోగొడుతుంది. నోటి దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియాను నివారించడంలో ఎండు ద్రాక్ష సహాయపడుతుంది. ఎండు ద్రాక్షను నీటిలో నానబెట్టి, ప్రతి రోజూ ఉదయం పరగడుపున తీసుకోవడం వల్ల అనీమియా సమస్య ఉండదు. శరీరంలో టాక్సిన్స్ ను నివారించడంలో ఎండు ద్రాక్ష ఉపయోగపడుతుంది. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. హార్ట్ డిసీజ్ ను నివారిస్తుంది. ఎండు ద్రాక్షలో ఫైబర్ కంటెంట్ తో పాటు ఇతర న్యూట్రీషియన్స్ కూడా అధికంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్ చేస్తుంది. ఎండు ద్రాక్షలో ఉండే నేచురల్ ఫ్రక్టోజ్ ఎనర్జీ లెవల్స్ ను పెంచుతుంది. ఎండు ద్రాక్షను రెగ్యులర్ డైట్ లో చేర్చుకుంటే, వీక్ నెస్ ను తగ్గిస్తుంది. అయితే పరిమితంగా మాత్రమే తీసుకోవాలి. ఎండు ద్రాక్షను రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం వల్ల కిడ్నీ ఇన్ఫెక్షన్, కిడ్నీ ఫెయిల్యూర్ లక్షణాలను నివారిస్తుంది. కంటి చూపును మెరుగుపరుస్తుంది. ఎండు ద్రాక్షలో ఉండే యాంటీ యాక్సిడెంట్స్, విటమిన్ ఎ, బీటా కెరోటిన్, అన్ని రకాల న్యూట్రీషియన్స్ ను కంటి చూపును మెరుగుపరచడంలో తోడ్పడుతుంది.

# ఉలవలతో కరుగును రాళ్లు..!





ఉలవలను ఉడికించి లేదా మొలకెత్తించి కూడా తీసుకోవచ్చు. ఇవి అనేక రోగాలను నివారిస్తాయి. శరీరంలోని గ్లూకోజ్ ను అదుపు చేయడంలో ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇదే కాదు ఉలవలు బీపీని కూడా అదుపులో ఉంచుతాయి. రక్తహీనతతో బాధపడేవారు తరచూ ఉలవలను కషాయంగా కాని, చారు రూపంలా గాని తీసుకుంటే శరీరంలో కొత్త రక్తం వస్తుంది. ఉలవల్లో ప్రొటీన్లు అధికంగా ఉన్నాయి. ఇవి శరీరానికి శక్తిని ఇచ్చి నీరసం, నిసత్తువను తగ్గిస్తాయి. ఎదిగే పిల్లలకు వారి శరీర నిర్మాణం చక్కగా ఉండేందుకు ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. కిడ్నీలో రాళ్లను నయం చేయడానికి ఉలవలను ఉపయోగించవచ్చు. ఇది ఫినోలిక్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్లు, స్టెరాయిడ్లు మరియు సపోనిన్లు వంటి అనేక ఫైటోకెమికల్స్‌ను కలిగి ఉంటుంది. కిడ్నీ సమస్యలను నివారించడంలో ఉలవలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. వీటిలోని పోషకాలు కిడ్నీ రాళ్లు ఏర్పడకుండా కాపాడతాయి. రోజూ ఉదయాన్నే ఉలవల నీటిని తీసుకోవడం వల్ల శరీరంలోని మూత్రపిండాల్లో రాళ్లు తొలగిపోతాయి. పెరిగే పిల్లలకు ఉలవలు తినిపిస్తే చాలా మంచిది. ఇవి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలలో సహాయపడతాయి. వారిని బలంగా ఉంచుతాయి. తరచూ ఎక్కిళ్లు వస్తుంటే ఉలవలు తీసుకోవడం చాలా మంచిది. ఉలవలు తినడం ద్వారా ఎక్కిళ్లు రాకుండా ఉంటాయి. బరువు ఎక్కువగా ఉన్నవారు ఉలవలు తింటే చాలా మంచిది. వీటిలోని ఫైబర్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో సహాయపడుతుంది. తద్వారా బరువు నియంత్రణలో ఉంచుతుంది. ఉలవల్లో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది పేగు కండరాల కదలికల్ని మెరుగుపరుస్తుంది. తద్వారా మలం సాఫీగా వచ్చేలా చేసి మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఓ కప్పు ఉలవ చారుకు సమానంగా కొబ్బరి నీళ్లు తీసుకుంటే మూత్రంలో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. తరచూ మూత్రంలో మంటతో బాధపడేవారు ఈ చిట్కా ట్రై చేయండి.

## స్పిరిట్‌లో ప్రభాస్ ఎంట్రీ సాంగ్‌దే థియేటర్లను షేక్ చేయనున్నదా? భారీ సెట్‌పై తాజా అప్‌డేట్



**హైదరాబాద్**, సినిమాపై రోజురోజుకీ అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. 'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్', 'యానిమల్' తరహా రా ఇంటెన్స్ కథలతో వంగా చూపించిన మాస్ మేకింగ్ స్టైల్ వల్ల, ఈసారి ప్రభాస్‌ను ఎలాంటి వైల్డ్ అవతారంలో చూపిస్తాడో అన్న ఆసక్తి గరిష్ఠానికి చేరింది.నితాజా సమాచారం ప్రకారం 'స్పిరిట్' కోసం ఒక అత్యంత భారీ పోలీస్ స్టేషన్ సెట్‌ను నిర్మిస్తున్నారు. ఇది సాధారణ సెట్ మాత్రమే కాకుండా, సినిమాలో కీలక పాత్ర పోషించేలా భారీగా, రియలిస్టిక్ స్టైల్‌లో ప్రత్యేక డిజైన్‌తో తయారవుతోంది.నిఈ సెట్‌లోనే ప్రభాస్ ఎంట్రీ సాంగ్‌ను చిత్రీకరించడానికి ప్రిపరేషన్స్ జరుగుతున్నాయి. వంగా సినిమాల్లో హీరో ఎంట్రీ ఎంత వైల్డ్, ఎంత ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉంటుందో ప్రేక్షకులందరికీ తెలిసిందే. అదే స్టైల్‌ను మించి, ప్రభాస్‌కు మరింత రా, అగ్రెసివ్, మాస్ ఎంట్రీని ఈసారి ప్లాన్ చేస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి.నిపాటతోపాటు ఈ లొకేషన్‌లోనే ఒక భారీ యాక్షన్ ఎపిసోడ్ కూడా షూట్ చేయడానికి సిద్ధమవుతున్నారు. డార్క్ లైటింగ్, ఇంటెన్స్ ఫ్రేమింగ్, వంగా మార్క్ స్టైల్ గా ప్రేక్షకులను థియేటర్లలో తాళ్లతో ఉర్రూతలూగించేలా మాస్ ఎనర్జీ క్రియేట్ అవుతుందని టాక్.నిఇన్‌సైడ్ బజ్ ప్రకారం, ప్రభాస్ ఇప్పటివరకు ఎప్పుడూ చేయని రీతిలో ఒక వైల్డ్, రఫ్, రా పోలీస్ ఆఫీసర్గా కనిపించబోతున్నారు. లుక్ నుంచి బాడీ లాంగ్వేజ్ వరకు, ఈ పాత్ర పూర్తిగా ఇంటెన్స్‌తో నిండిపోయి, వంగా ట్రీట్‌మెంట్‌తో మరో లెవెల్‌కు వెళ్లనుంది.నిఇప్పటికే చిత్ర బృందం పూజా కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించింది. ప్రస్తుతం భారీ సెట్లతో షూటింగ్‌కు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతి కొత్త అప్‌డేట్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయి.నిప్రభాస్ వంగా కాంబినేషన్ నుంచి ప్రేక్షకులకు కావలసింది బ్లడ్ రష్ ఇచ్చే మాస్, ఎమోషన్, వైలెన్స్, ఆథారిటీవ్ పోలీస్ పవర్.నిఇవి అన్నీ 'స్పిరిట్'లో రెట్టింపు అవుతాయని సినీ విశ్లేషకుల అంచనా.

## జీ5లోకి వరుణ్ సందేశ్ 'నయనం' ని ట్రైలర్ ఆసక్తి రేపుతోంది




**హైదరాబాద్** టాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న డిజిటల్ క్రైమ్ థ్రిల్లర్ 'నయనం' జీ5లో స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. స్వాతి దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ డిసెంబరు 19న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సిరీస్‌పై మంచి ఆసక్తిని పెంచుతోంది.నిట్రైలర్ ప్రారంభం నుంచే కథలో దాగి ఉన్న మిస్టరీని రహస్యంగా చూపించే విధానం ఆకట్టుకుంది. వరుణ్ సందేశ్ పోషించిన పాత్ర చుట్టూ సాగుతున్న సంఘటనలు, అనుమానాలు, అన్వేషణ, అనుకోని మలుపులు ఇవన్నీ థ్రిల్లర్ వాతావరణాన్ని మరింత బలపడేలా చేశాయి. ప్రతి ఫ్రేమ్‌లో టెన్షన్ పెంచే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, కథనం వేగం, డిజిటల్ క్రైమ్ అంశాల ప్రెజెంటేషన్ ట్రైలర్‌ను ప్రత్యేకంగా నిలబెట్టాయి.నిక్రైమ్, హ్యాకింగ్, మానసిక ఒత్తిడులు, నిజాలు అబద్ధాల మధ్య జరిగే డ్రామాను ఆధారంగా చేసుకుని కథ సాగుతుందనే సంకేతాలు ట్రైలర్‌లో కనిపించాయి. వరుణ్ సందేశ్ కెరియర్‌లో కీలకమైన ప్రాజెక్ట్‌గా కూడా ఇది భావిస్తున్నారు.నిడిసెంబరు 19 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కాబోయే 'నయనం' సిరీస్‌పై ఇప్పుడు ప్రేక్షకుల్లో ఆసక్తి మరింతగా పెరిగింది.

## రో కోలు భారత జట్టుకు వెన్నెముక అని అఫ్రిది ప్రశంస



**న్యూఢిల్లీ** భారత క్రికెట్ జట్టు సీనియర్ బ్యాట్స్‌మన్‌లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మపై పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది పొగడ్తల వర్షం కురిపించాడు. వీరిద్దరినీ జట్టులోంచి తొలగించాలన్న వాదనలు నిరాధారమని తేల్చి చెప్తూ, భారత జట్టుకు నిజమైన వెన్నెముకలా నిలిచేవారని ఆయన స్పష్టం చేశాడు. 2027 వన్డే ప్రపంచకప్ వరకు రోహిత్ కోహ్లీ తప్పక ఆడాలని, ఇంకా వాళ్లలో అపారమైన సామర్థ్యం ఉందని అఫ్రిది అభిప్రాయపడ్డాడు.నికోహ్లీ, రోహిత్ కేవలం భారత జట్టుకే కాదు, ప్రపంచ క్రికెట్‌లోనే అత్యంత నమ్మకమైన వన్డే బ్యాట్స్‌మన్‌లలో ఇద్దరని అఫ్రిది పేర్కొన్నాడు. కీలక టోర్నీలు, ప్రధాన సిరీస్‌లలో వీరిద్దరినీ తప్పకుండా ఆడించాలని సూచిస్తూ, బలహీన జట్లతో మ్యాచ్‌లు ఉన్నప్పుడు యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇచ్చేందుకు వీరికి విశ్రాంతి ఇవ్వొచ్చని వ్యాఖ్యానించాడు. ఇలా చేస్తే పెద్ద టోర్నీలకు ఇద్దరూ మరింత శక్తివంతంగా సిద్ధమవుతారని చెప్పాడు.నిఇటీవలి వన్డే సిరీస్‌లలో విరాట్, రోహిత్ ప్రదర్శనలు తనను మరింత ఆశ్చర్యానికి గురి చేశాయని, ఈ స్థాయి స్థిరత్వం ఉన్నప్పుడు 2027 ప్రపంచకప్ వరకు వీరు సులభంగా జట్టుకు సేవలందిస్తారని అఫ్రిది ధీమా వ్యక్తం చేశాడు.నిఈ సందర్భంలో భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను విమర్శించడానికీ అఫ్రిది వెనుకాడలేదు. కోచింగ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత గంభీర్ తన నిర్ణయాలే తుదనిర్ణయమన్నట్టుగా ప్రవర్తించారని అఫ్రిది తెలిపారు.నివన్డేల్లో అత్యధిక సిక్సర్ల రికార్డు రోహిత్ శర్మ సొంతం చేసుకోవడంపై అఫ్రిది ప్రత్యేకంగా స్పందించాడు. రికార్డులు బద్దలయ్యేందుకే ఉన్నాయని, తనకు ఎంతో ఇష్టమైన ఆటగాడు ఈ మైలురాయిని అధిగమించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నాడు. 2008లో ఐపీఎల్ తొలి సీజన్‌లో రోహిత్‌తో కలిసి ఆడిన రోజులను గుర్తుచేసుకున్న అఫ్రిది, అప్పుడే అతని బ్యాటింగ్‌లో ఉన్న క్లాస్ చూసి ఆశ్చర్యపోయానని, భవిష్యత్తులో భారత్‌కు కీలక ఆటగాడవుతాడని అప్పుడు నుంచే తనకు నమ్మకం ఉందని చెప్పాడు.

### సౌతాఫ్రికాపై తొలి టీ20 మ్యాచులో 101 పరుగుల తేడాతో

# టీమిండియా విజయం



భారత్, సౌతాఫ్రికా మధ్య కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరిగిన తొలి టీ20 మ్యాచులో టీమిండియా 101 పరుగుల తేడాతో గెలుపొందింది. టీమిండియా తొలుత బ్యాటింగ్ చేసింది.అభిషేక్ శర్మ 17, శుభ్‌మన్ గిల్ 4, సూర్యకుమార్ యాదవ్ 12, తిలక్ వర్మ 26, అక్షర్ 23, హార్దిక్ పాండ్యా 59, శివమ్ దూబే 11, జితేశ్ శర్మ 10 పరుగులు బాదారు. దీంతో టీమిండియా స్కోరు 20 ఓవర్లకు 175/6గా నమోదైంది.సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి 3, సిపాంలా 2, డోనోవన్ ఫెరెర్రియా ఒక వికెట్ తీశారు.లక్ష్యఛేదనలో సౌత్రాఫ్రికా బ్యాటర్లు ఏ మాత్రం రాణించలేకపోయారు. 12.3 ఓవర్లకే ఆలౌట్ అయ్యారు. సౌత్రాఫ్రికా బ్యాటర్లలో క్వింటన్ డి కాక్ 0, ఐడెన్ మార్క్రామ్ 14, ట్రిస్టన్ స్టబ్స్ 14, డెవాల్డ్ బ్రెవిస్ 22, డేవిడ్ మిల్లర్ 1, డోనోవన్ ఫెరెర్రియా 5, మార్కో జాన్సెన్ 12, కేశవ్ మహారాజ్ 0, అన్రిచ్ నోర్కియా 1, లుతో సిపాంలా 2, లుంగి ఎంగిడి 2 పరుగులు తీశారు. దీంతో దక్షిణాఫ్రికా స్కోరు 12.3 ఓవర్లలో 74/10గా నమోదైంది.టీమిండియా బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ రెండేసి వికెట్ల చొప్పున తీయగా, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే ఒక్కో వికెట్ చొప్పున తీశారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com